ఇష్టారాజ్యంగా రేషన్ బియ్యం సరఫరా

దౌల్తాబాద్, సెప్టెంబర్ 10,ప్రభాతవార్త: నిరుపేదలకు అందవలసినటువంటి రెషన్‌బియ్యాన్ని కొంత మంది మండలానికి చెందిన అక్రమవ్యాపారులు ఇష్టారాజ్యంగా ఇతర ప్రాంతాలకు సరఫరచేస్తున్నారు. మండల పరిదిలోని ఈర్లపల్లి,దేవర్‌ఫస్లవాద్,గోకఫస్లవాద్,దౌల్తాబాద్,అంతారం తదితర గ్రామాలలో కొంతమంది అక్రమవ్యాపారులు రెషన్‌బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు సరఫర చేస్తున్నారు. ఇంతజ రుగుతున్నా సంబందిత అధికారులు మాత్రం ఇట్టివిశయాన్ని పట్టించుకోకుండా అటువైపు కన్నెత్తికూడ చూడటంలేదని పలువురి అబిప్రాయం.నిరుపేధలకు అందవలసినటువంటి ఉచితరెషన్‌బియ్యం కొంత మంది అక్రమవ్యాపారుల వల్ల నిరుపేధలు నష్టపోతున్నారు.ప్రజలు ఎవరులేని సమయంలో రాత్రివే లల్లో వ్యాపారులు ఇతర ప్రాంతాలకు రేషన్‌బియ్యం సరఫరచేస్తున్నారు.ఈదందా ఎన్నోసంవత్స రాలనుండి కోనసాగుతున్నా అధికారులెవ్వరుకూడ పట్టించుకోవడంలేదు.రేషన్‌బియ్యం అక్రమరవాణాను అరికట్టేందుకు అధికారులెవ్వరుకూడ చర్యలు తీసుకోకపోవడంతో ఈవ్యాపారం యథేచ్ఛగా కొనసాగు తుంది.ఇప్పటికైన సంబందిత ఉన్నతస్థాయి అధికారులలు స్పందించి అక్రమ రేషన్‌బియ్యం సరఫరను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే

- ప్రభుత్వ చీఫ్ విఫ్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి

- ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :

విద్యార్థులకు మెరుగైన విద్యను అందించి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని చీఫ్ విప్ పట్నం మహేం దర్ రెడ్డి అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సము దాయ భవనంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమానికి శాసన మండలి చీఫ్ వీప్ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొ ని సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి , జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారం భించారు.ఈ సందర్భంగా చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయుడుగా జీవితాన్ని ప్రారంభించి దేశ అత్యున్నత స్థానమైన రాష్ట్రపతి పదవిని అలంక రించారని, రాధాకృష్ణన్ గారు ఆంధ్రా, బెనారస్ విశ్వవిద్యాల యాలకు వైస్ చాన్సలర్ గా కూడా పని చేశారని, సర్వేపల్లి రాధాకృష్ణన్ గారిని గౌరవించి వారి జన్మదినాన్ని జాతీయ ఉపాధ్యా య దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. గ్రామీణ పేద విద్యార్థులను ఉన్నత శిఖరాలకు తీసుకువచ్చే బాధ్యత ఉపాధ్యాయు లదేనన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందిం చి, పై చదువులకు ప్రోత్సహిస్తూ తల్లి తండ్రుల తర్వాత ఉపాధ్యా యులదే బాధ్యత తీసుకుంటున్నారని అన్నారు.ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఉత్త మ ఉపద్యాయులుగా 207 మందికి ఉత్తమ ఉపాధ్యాయ పుర స్కారాల ఇవ్వడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య కు పెద్ద పీట వేసిందన్నారు. సమాజంలో మార్పుకు ఉపాధ్యా యులే ముఖ్యమని, ఈ సందర్భంగా అందరికి అభినందనలు తెలిపారు. తల్లిదండ్రుల తరువాత స్థానం గురువులదే నని, అందరి కీ మార్గదర్శకులు గురువులు అన్నారు.ఏ దేశ భవిష్యత్తు అయినా తరగతి గదిలోనే ఉంటుందన్నారు. ఒక ఇంజనీర్ ప్రాజెక్టులు

ఉపాధ్యాయులకు సత్కారం చేస్తున్న ప్రభుత్వ చీఫ్‌విఫ్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి, తదితరులు.

నిర్మిస్తాడు, సైంటిస్ట్ రాకెట్లు తయారు చేస్తాడు, డాక్టర్ వైద్యం చేస్తా డు. కానీ వీరందరినీ తయారు చేసేది ఉపాధ్యాయులే అన్నారు. సమాజానికి ఉపయోగపడే విధంగా విద్యార్థులను తయారు చేసేది ఉపాధ్యాయులని, గురువుకు సమాజంలో అత్యుత్తమ స్థానం ఇవ్వడం జరిగిందని, సమాజ నిర్మాతలు, మార్గదర్శకులు ఉపాధ్యా యులేనని, విద్యార్థి జీవితాన్ని మలుపు తిప్పేది ఉపాధ్యాయులేనని అన్నారు.చేవెళ్ళ శాసన సభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయ వృత్తి నుండి రాష్ట్రపతి స్థాయి వరకు ఎదగడంలో ప్రత్యేకమైన స్థానం ఉపాధ్యాయులదే నని, మాడల్ స్కూల్స్ మరియు గురుకుల పాటశాలలు ప్రభుత్వం ఏర్పాటు చేయడము జరిగిందన్నారు. ప్రజా పాలన వచ్చిన తర్వాత ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇవ్వడం జరిగిందన్నారు. అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్ మాట్లాడుతూ ఆదర్శవంతమైన సమాజాన్ని అందించేది కేవలం ఉపాధ్యాయులేనని, ఎదుటి వారిని గౌరవించే ప్రవర్తనను విద్యార్థులకు నేర్పించేది విద్యను బోధించే ఉపాధ్యాయులేనని, సమాజంలో పెరుగుతున్న చెడు రుగ్మతలను పారద్రోలాడనికి ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. అదన పు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చాలా ఉత్తమమైనదని, విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయుని పాత్ర చాలా ముఖ్యమైనదని, విద్యార్థులు జీవితంలో ఉన్నతస్థానానికి ఎదగడానికి ఉపాధ్యాయుని బోధనలు ఎంతో ఉపయోగపడుతుం దని అన్నారు.అందరమూ కూడా ఒకనాడు విద్యార్థులమేనని, మన కు చిన్నప్పుడు విద్య నేర్పిన గురువులు వలనే మనందరికీ జ్ఞానం, విలువలు అబ్బినవని, మెరుగైన సమాజం ఉండాలంటే నాణ్యమైన విద్య ఉండాలని, విద్య వచ్చిన వారికి సమాజంలో మంచి గౌరవం ఉంటుందని, విద్యావేత్తలకే ఎక్కువ గౌరవం ఉంటుందని, అలాంటి విద్యావేత్తలను తయారు చేసేది గురువులేనని శాసన మండలి సభ్యులు ఏవీఎన్ రెడ్డి, దయానంద్ గుప్తా అన్నారు.అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక అయిన 207 మంది ఉపాధ్యా యులకు శాలువా, జ్ఞాపిక, మరియు ప్రశంసా పత్రం అందజేసి సన్మానించారు.

ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ లు చంద్రా రెడ్డి, శ్రీనివాస్, జిల్లా పరిషత్ సిఈఓ కృష్ణారెడ్డి, జిల్లా విద్యా శాఖ అధికారి సుశేందర్ రావు, మండల విద్యాధికారులు, ప్రధాన ఉపా ధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, సంబంధిత అధి కారులు తదితరులు పాల్గొన్నారు.

పోరాటాలకు స్ఫూర్తినిచ్చిన వీరనారి చాకలి ఐలమ్మ

ఐలమ్మ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు

రంగారెడ్డిఅర్బన్, సెప్టెంబర్10,ప్రభాతవార్త:-

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీరవనిత చాకలి ఐలమ్మ అని జిల్లా రెవెన్యూ అధికారి సంగీత అన్నారు.మంగళవారం వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యాలయంలో బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాటంలో వీరవనితగా గుర్తింపు పొందిన ఐలమ్మ క్రిష్టాపురం గ్రామం, రాయపర్తి మండలం, వరంగల్ జిల్లాలో జన్మించిందని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. ఈ భూమినాది, పండించిన పంటనాది, తీసుకెళ్లడానికి దొరెవ్వడు, నా ప్రాణం పోయాకే ఈ పంట, భూమి మీరు దక్కించుకోగలరు, అంటూ మాటల్ని తూటాలుగా మల్చుకొని దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన తెలంగాణ రైతాంగ విప్లవాగ్ని చాకలి ఐలమ్మ అని అన్నారు. 1940 44 మధ్య కాలంలో విస్నూర్ లో దేశ్ ముఖ్, రజాకర్ల అరాచకాల పై ఎదురు తిరిగి ఎర్రజెండా పట్టిందని తెలిపారు. ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన ఐలమ్మ సెప్టెంబర్ 10, 1985న అనారోగ్యంతో మరణించిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎఒ సునీల్ బీసీ వెల్ఫేర్ అధికారి కేషురామ్, వివిధ సంఘాల ప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వికారాబాద్ కలెక్టరేట్‌లో ఐలమ్మకు నివాళి

వికారాబాద్, సెప్టెంబర్10, ప్రభాతవార్త ఃి వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి కార్యక్రమం జిల్లా వె ఒకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్ర పటానికి జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుదీర్, ట్రైనీ కలెక్టర్ హర్ష చౌదరి, డిఆర్ఓ మంగ్లీ లాల్ , జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి మాధవరెడ్డి, జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.



ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పిస్తున్న అధికారులు

నిషేదిత గుట్కా విక్రయిస్తే కఠిన చర్యలు

కుల్కచర్ల ఎస్.ఐ రమేష్ కుమార్

పరిగి/కుల్కచర్ల సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

నిషేధిత గుట్కా, సిగరెట్లు విక్రయిస్తే కఠిన చర్యలుం టాయని కుల్కచర్ల ఎస్ఐ రమేష్ కుమార్ తెలిపారు.. బుధవారం కుల్కచర్ల మం డల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా లో విశ్వసనీయ స మాచారంతో పాన్ దుకా ణాలపై తనిఖీలు నిర్వ హించారు. 6వేల రూపా యలకు పైగా నిషేధిత గు ట్కాలను గుర్తించి వాటిని సీజ్ చేసి ఫయాజ్ , ఆరిఫ్ , మహేష్ అనే దుకాణ యజమానులపై కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు...అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్నా రని విశ్వసనీయ సమాచారంతో బుధవారం ఉదయం 11 గం ల సమయం లో అంతారం గ్రామ సమీపంలో టాటా మేజిక్ వాహనాన్ని తనిఖీ చేయగా డ్రైవర్ కేశవులు వాహనం లో కొమ్మిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బాలకృష్ణ అనే వ్యక్తి రేషన్ బియ్యం తక్కువ ధరకు కొని, ఎక్కువ ధరకు అమ్మడానికి కుల్కచర్ల కి తరలిస్తుండగా సుమారు 5 క్వింటాల్ల పి.డి.ఎస్. బియ్యాన్ని పట్టు కున్నామని , అట్టి వ్యక్తిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ రమేష్ తెలిపారు.

బస్సు ద్విచక్ర వాహనం ఢీ

వ్యక్తికి గాయాలు

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఆర్టీసీ బస్సు

ధారూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:

ఆర్టీసీ బస్సు, ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటనలో ఒకరికి గాయాలయ్యా యి. ఈ సంఘటన ధారూర్ మండల పరిధిలోని బుధవారం చోటుచేసుకు న్నది. స్థానికుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. ధారూర్ మండల పరిధి లోని అంతారం గ్రామంలోకి ఆర్టీసీ బస్సు(టి జి 34జెడ్ 0056)వెళుతుండగా, గ్రామ సమీపంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న గాండ్ల బసవలింగం అనే వ్యక్తి బస్సు ను ఢీకొన్నారు. దీంతో అతని చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే అతనికి ఆసుపత్రికి తరలించారు.

పాము కాటుతో రైతు మృతి

పెద్దేముల్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:

పాము కాటుతో రైతు మృతిచెందిన సంఘటన పెద్దేముల్ మండల పరిధిలోని జైరాంతాండా(ఐ)లో చోటుచేసుకుంది.కుటుంబీకులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం..జైరాంతాండాకు చెందిన పాండు నాయక్ (55) తన వ్యవసా య పొలంలో పెసర, మినుము పంటలు సాగు చేస్తున్నాడు. అడవి పందులు పంటను నాశనం చేస్తున్నాయని భావించి మంగళవారం రాత్రి పంట వద్ద కాపలగా ఉండి ఇంటికి తిరిగి వస్తుండగా మార్గమధ్య ములో పాము కాటు వేసింది. ఇంటికి చేరుకొని కుటుంబ సభ్యులకు విషయం చెప్పడంతో వెంటనే వారు తాండూరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స అందిస్తుండగా పాండు నాయక్ మృతిచెందాడు.

కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ ఉపయోగం

-శామీర్‌పేట ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్

శామీర్‌పేట, సెప్టెంబరు 10, ప్రభాతవార్త

రాజీపడే కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్‌లు ఉపయోగపడను న్నట్లు, ఈ నెల 13వ తేదీ వరకు మేడ్చల్ కోర్టులో లోక్ అదాలత్ జరుగుతున్నందున కేసులు ఉండి రాజీపడే వారు ఇరువర్గాల వారు సద్వినియోగం చేసుకోవాలని శామీర్‌పేట పోలీస్ ఇన్స్‌పెక్టర్ శ్రీనాథ్ సూచించారు. బుధవారం శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో సిఐ శ్రీనాథ్ మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీ నుంచి 13వరకు మేడ్చల్ కోర్టులో లోక్‌అదాలత్ జరుగుతున్నట్లు, ప్రజలకు అవగాహన కల్పించటానికి ఆ దిశగా పోలీస్ సిబ్బందికి ఆదేశాలు ఇవ్వటం జరిగిందని అన్నారు. ప్రతి వ్యక్తి జీవితంలో తప్పులు జరగవచ్చని, చాలా సందర్భాల్లో అవి తెలి యక ఆవేశంలో లేదా అనుకోకుండ జరుగుతాయని, అలాంటి సంద ర్భాల్లో లోక్ అదాలత్ ప్రజలకు దగ్గరగా ఉండే సులభమైన, న్యాయమై న మార్గం కేసులను త్వరగా ఖర్చులేకుండా పరిష్కరించుకునే వేదికగ లోక్ అదాలత్ దోహదపడనున్నట్లు తెలిపారు. ప్రజలకు మేలు చేసే, సమాజ శాంతి స్థాపించే మార్గమే రాజీమార్గం అని ఆయన అన్నారు. ప్రజల మధ్య శాంతి, సఖ్యత నెలకొల్పటం కోసం లోక్‌అదాలత్ అనేది న్యాయ వ్యవస్థలో ఒక వెలుగునిచ్చే దీపం అని అన్నారు. దీని వల్ల వివాదాలు సులభంగా పరిష్కారం పొందుతాయన్నారు. ప్రజల సమ యం, డబ్బు, శ్రమ ఆదా అవుతుందన్నారు. ప్రతి ఒక్కరు కేసులు ఉన్న వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. లోక్ అదాలత్‌ల ద్వారా కేసుల త్వరిత పరిష్కారం, ప్రజలకు న్యాయం అం దించటం, కుటుంబ,ఆస్థి, ఇతర తగాదాలకు శాంతియుత పరిష్కారం లభిస్తుందన్నారు. కేసులలో రాజీ పడే అవకాశం ఉన్నవారు ఇరువర్గాలు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సిఐ శ్రీనాథ్ కోరారు.

క్రైస్తవ మైనార్టీల సంక్షేమానికి కృషి

-క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ దీపక్ జాన్

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో క్రిస్టియన్ మైనార్టీ సంఘాల ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ దీపక్ జాన్,పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా, డిఎండబ్ల్యుఒ జి.కాంతమ్మ, పలువురు అధికారుల దృశ్యం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 10, ప్రభాతవార్త

క్రైస్తవ మైనార్టీల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ దీపక్ జాన్ పేర్కొన్నా రు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశమందిరంలో క్రిస్టియన్ మైనార్టీ సంఘాల ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగ జరిగిన సమావేశంలో క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పోరే షన్ చైర్మన్ దీపక్ జాన్ మాట్లాడుతూ క్రైస్తవుల సమస్యలు పరిష్కరిం చటానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాజకీయంగా, సామాజికం గా ప్రగతి సాధించాలన్నదే ప్రభుత్వ ఆకాంక్ష అని అన్నారు. ప్రభుత్వ పథకాలను క్రైస్తవులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కులం సర్టిఫికెట్ జారీ విషయంలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. క్రిస్టియ న్ సంఘాలు, కమ్యూనిటీ హాల్స్, చర్చిలు నిర్మించుకునేందుకు చేసు కుంటున్న ధరఖాస్తులను అధికారులు పరిష్కరించాలని ఆయన సూచిం చారు. పలు అంశాలను సంబంధిత అధికారుల దృష్టికి తెచ్చారు. జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన మైనార్టీ కుటుంబాలకు అందజేస్తామని, ఐక్యమత్యంతో ఉండాలని, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి జి.కాంతమ్మ, ఫాస్టర్లు, క్రిస్టియన్ మైనార్టీ సంఘాల ప్రతిని ధులు తదితరులు పాల్గొన్నారు.

యూరియా సరఫరాపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్10, ప్రభాతవార్త ఃి

యూరియా సరఫరా చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యం కనిపిస్తుందని బీసీ కమీషన్ మాజీ సభ్యులు ఎన్.శుభప్రద్‌పటేల్ అన్నారు. బుధవారం తాండూర్ పట్టణంలోని ఎల్మకన్నే ప్రాథమిక వ్యవసాయం సహకార సంఘం వద్ద యురియా కోసం క్యూలైన్లో నిల్చొని పడి కాపులు కాస్తున్న రైతుల కు బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్‌పండ్ల ు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం లో రైతుల కన్నీళ్ళ కష్టాలు, పస్తులతో రైతులు క్యూలో నిలబడడం సిగ్గుచేటు అని, తక్షణమే యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యంతో తెలంగాణ రాష్ట్రంలో రైతులు రోడ్లపైకి వచ్చి కన్నీళ్లు పెట్టుకునే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. పస్తులు తో వచ్చిన రైతులకు పండ్లు పంపిణీ చేయడం పై రైతులు సంతోషం వ్యక్తం చేశారు. రైతులకు ఇస్తున్న యూరియా బస్తాలు వాటి నిలువల పై సహకార సంఘం అధికా రులతో ఆరా తీశారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లాలో రైతుల కష్టాలు చూస్తుంటే గుండె తరుక్కుపోతుందని అన్నారు. అన్నం పెట్టే రైతన్న పస్తుల తో యూరియా కోసం ఎండలో నిల్చోవడం కంటతడి పెడుతున్న అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ వైఖరి వల్ల రైతులు రోడ్ల పై రావడం చూస్తుంటే రాష్ట్ర పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థమవుతుందని అన్నారు. జిల్లా వ్యవసాయ అధికారులు యూరియా లెక్కలు చెప్తుంటే యూరియా నిలువలు ఎక్కడ పోయారని ప్రశ్నించారు. కాంగ్రెస్ బడా నాయకులై ఇళ్లల్లో యూరియా బస్తాలు నిల్వ ఉన్నాయని దీనిద్వారా అర్థమవుతుందని అన్నా రు. తక్షణమే అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. కేంద్రం ఇవ్వకపో వడం రాష్ట్రం సరఫరా చేయకపోవడం గతంలో లేని పరిస్థితి రావడం కాంగ్రె

యూరియా కోసం వేచి ఉన్న రైతులకు పండ్లు పంపిణీ చేస్తున్న బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్‌పటేల్

స్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి అందరికీ అర్థమవుతుందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ముందు చూపుతో సీజన్ లేని సమయంలోనే ఎరువుల ు తెచ్చి రైతులకు అవసరమైనప్పుడు సరఫరా చేసేవాడని గుర్తు చేశారు. కానీ నేటి ప్రభుత్వాలు సోయి లేకుండా వ్యవహ రించడం రైతుల ు కన్నీటి కష్టాలకు మూల కారణమని అన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సరిపడే యూరియా ను వెంటనే పూర్తిస్థాయిలో పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు భా ను, అబిద్ చావుస్, సాయి కుమార్, మల్లేశం, శ్రీధర్, మనోహర్ తదితరులు ఉన్నారు.

కొత్తూరు అభివృద్ధి దిశగా దూసుకెళ్తోంది : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కొత్తూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:

చెరువుల అభివృద్ధి నుండి లింక్ రోడ్డు వరకు, కొత్తూరులో మౌలిక సదుపా యాలపై దృష్టి పెట్టిన ఎమ్మెల్యే. ప్రజల అంచనాలకు తగ్గట్టే అభివృద్ధి కొత్తూరులో పలు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే శంకర్. కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బుధవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. అభివృద్ధి, మౌలిక సదుపాయాల పరంగా ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొ న్నారు. కొత్తూరు తాండ చెరువులో మెయిన్ స్ట్రీమ్ వారు చేపట్టిన చెరువు అభివృద్ధి పనులను స్థానిక మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పరిశీలించారు. చెరువు అభివృద్ధి పూర్తయితే స్థానికులకు తాగునీటి అవసరాలు తీరడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. తరువాత తాండలో నిర్మాణంలో ఉన్న ఇంద్రమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే, గృహరహితులకు ఇళ్లు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ శాశ్వత గృహ వసతి కల్పిం చేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇకపై తిమ్మాపూర్ స్టేషన్ రోడ్డును చేగుర్ రోడ్డుతో కలిపే లింక్ రోడ్డుకు స్థలాన్ని పరిశీలించరు, ఆ

రహదారి పూర్తయితే ప్రజలకు రాకపోకలు సులభతరమవుతాయని, స్థానిక వ్యాపార అభివృద్ధికి తోడ్పడుతుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెల్లడించారు. ప్రజల అంచనాలకు తగ్గట్టుగా అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయడం ప్రభుత్వ కర్తవ్యమని, కొత్తూరు మున్సిపాలిటీని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేం దుకు తగిన చర్యలు తీసుకుంటాం అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కే సురేందర్, ఇందూరి శ్రీనివాస్, వన్నాడ శివశంకర్ గౌడ్, పాశం కృష్ణ, పి మహేష్ గౌడ్, చిల్కా మారి నరసింహ, గోవింద నాయక్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కీసరగుట్ట హుండీ ఆదాయం రూ.23.67 లక్షలు

-ఎసి సమక్షంలో లెక్కింపు..పాల్గొన్న చైర్మన్, సభ్యులు

కీసర, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త: కీసరగుట్ట శ్రీరామలింగేశ్వరస్వామి దేవస్థానంకు రూ.23,67,789లు హుండీ ఆదాయం వచ్చింది. దేవస్థానం ట్రస్టుబోర్డు పాలకవర్గం స్వామికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం హుం డీల లెక్కింపు చేపట్టారు. గత ఆరు మాసాలకు సంబంధించి హుండీలను దేవాదాయశాఖ రంగారెడ్డి జిల్లా సహాయ కమిషనర్ పర్యవేక్షణలో ఈఒ సుధాకర్‌రెడ్డి, చైర్మన్ తాటాకం నారాయణశర్మ, డైరక్టర్ల సమక్షంలో సిబ్బంది హుండీల లెక్కింపు జరిపారు. మహాశివరాత్రి జాతర అనంతరం నుంచి ఇప్పటి వరకు దేవాలయంలలో హుండీలను తెరువకపోగా ధర్మకర్తల మండ లి సూచన మేరకు అధికారుల ఆదేశాలతో ఆలయ సిబ్బంది, నరసింహసేవా సమితి సభ్యులు హుండీల డబ్బులను లెక్కించారు. హుండీల నుంచి రూ.23,67,789లు స్వామికి ఆదాయం రాగా అన్నదానం హుండీ నుంచి రూ.68,345లు వచ్చాయని ఆలయ కార్యనిర్వహణాధికారి సుధాకర్‌రెడ్డి తెలిపారు. దేవాలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్ని సదుపాయాలు

కీసరగుట్టలో స్వామి హుండీ లెక్కింపు జరుపుతున్న దృశ్యం, పాల్గొన్న చైర్మన్ నారాయణశర్మ, డైరక్టర్లు

కల్పించేందుకు కృషి చేస్తున్నామని ఆలయ చైర్మన్ నారాయణశర్మ చెప్పారు. ఈకార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు ఎస్.అమరేందర్, ఎస్.అనిత, పి.ప్రభాకర్‌గౌడ్, డి.దుర్గాప్రసాద్‌గౌడ్, ఆర్.ప్రవీణ్‌కుమార్, పి.రాజు, కె.కృష్ణారెడ్డి, జె.సాయిలు, ఆర్.శంకరయ్య, అర్చకులు ఎస్‌వి.బలరాంశర్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

నివాళులు అర్పిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్



నివాళులర్పిస్తున్న వాల్దాస్ మల్లేష్‌గౌడ్

నివాళులర్పిస్తున్న రజకసంఘం నాయకులు

పంచాయతీ కార్యాలయం వద్ద ఐలమ్మ వర్ధంతి



డవ్వూర్‌లో ఐలమ్మ వర్ధంతి వేడుకల దృశ్యం

నివాళులర్పిస్తున్న నాయకులు

నివాళులర్పిస్తున్న రజకులు

నివాళులర్పిస్తున్న దృశ్యం

మెదక్ టౌన్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:

సమీకృత జిల్లాకార్యాలయాల సముదాయంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం జిల్లా బిసి అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని ఆమె చిత్ర పటానికి కలెక్టర్ రాహుల్‌రాజ్, అదన్నపు కలెక్టర్ నగేష్, కార్యాలయ సిబ్బందితోకలిసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి కార్యాలయ సిబ్బంది, రజకసంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

పోరాటస్ఫూర్తిని చాటిన నిప్పు కణిక...

-జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధామల్లేశంగౌడ్

చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మెదక్ పట్టణంలోని వెల్కమ్ బోర్డు వద్ద ఉన్న చాకలి ఐలమ్మవిగ్రహానికి జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధామల్లేశంగౌడ్ ఘననివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ జిల్లాఅధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, ఈర్ల రంజిత్‌రెడ్డి, విజయ్‌కుమార్, పట్టణ అధ్యక్షులు నాయన ప్రసాద్, ఆంజనేయులు బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

హద్నూర్‌లో...

న్యాల్‌కల్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:

మండల పరిధిలోని హద్నూర్ గ్రామంలో ఐలమ్మ వర్ధంతిని రజకసంఘం నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రజకసంఘం మండల అధ్యక్షులు చాకలి మల్లికార్జున్, చాకలి నరేష్, చాకలి సంగమేశ్వర్, చాకలి రవి, మంగలి మహేష్, చాకలి రాములు, చాకలి ఈరన్న, చాకలి పాండు, చాకలి శ్రీకాంత్, చాకలి అశోక్ చాకలి బక్కన్న తదితరులు పాల్గొన్నారు.

ఝరాసంగంలో...

ఝరాసంగం, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన ఝరాసంగంలో ఐలమ్మ వర్ధంతిని రజకసంఘం నాయకులు ఐలమ్మ చిత్రపటానికి నివాళి అర్పించారు. కార్యక్రమంలో కేతకి సంగమేశ్వరస్వామి ఆలయ ధర్మకర్తలు, వైద్యాధికారి మల్లికార్జున్‌పాటిల్, నవర్‌రెడ్డి, మల్లన్న, జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి నర్సింలు, రజకసంఘం మండల అధ్యక్షులు లక్ష్మణ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్, రజక సంఘం మండల ప్రధానకార్యదర్శి దత్తు, గౌరవ అధ్యక్షులు మిన్నూర్ నాగయ్య, మాజీ అధ్యక్షులు గొంగులూరు నర్సింలు, నాయకులు ఎల్లయ్య, పాండు, మల్లేశం, యాదయ్య, బాలరాజ్ పాల్గొన్నారు.

సిర్గాపూర్‌లో...

సిర్గాపూర్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:

మండలకేంద్రమైన సిర్గాపూర్‌లో బుధవారం ఐలమ్మ వర్ధంతిని రజకసంఘం అధ్యక్షులు ఆంజనేయులు ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి ఎస్ఐ మహేష్ ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కార్యదర్శి నవీన్‌రెడ్డి, నాయకులు సంజీవరావు, నర్సాగౌడ్, రాజాగౌడ్, మారుతి, అశోక్, నరేష్, నాగిశెట్టి, రమేష్, యాదవరావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

జోగిపేటలో...

జోగిపేట, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:

చాకలి ఐలమ్మ వర్ధంతిని బుధవారం స్థానిక జోగినాథ్ చౌరస్తాలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా చాకలి ఐలమ్మ పోరాటస్ఫూర్తిని స్మరించుకున్నారు. కార్యక్రమంలో దళితసంఘాల నాయకులు పాల్గొన్నారు.

మిలాద్-ఉన్-నబీ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

-అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు

-రాజేంద్రనగర్ డిసిపి సిహెచ్ శ్రీనివాస్

సమావేశంలో మాట్లాడుతున్న డిసిపి శ్రీనివాస్

అత్తాపూర్ సెప్టెంబరు10,ప్రభాతవార్త : పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని రాజేంద్రనగర్ డిసిపి సిహెచ్ శ్రీనివాస్ పేర్కొన్నారు.రాజేంద్రనగర్‌లో మిలాద్-ఉన్-నబీ కార్యక్రమానికి సంబంధించిన సమావేశాన్ని ముస్లిం మత పెద్దలతో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్,ఎసిపి శ్రీనివాస్,సిఐ కాస్ట్రోలు హాజరై మిలాద్ -ఉన్-నబి ఊరేగింపుపై పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా డిసిపి శ్రీనివాస్ మాట్లాడుతూ.....మిలాద్ -ఉన్ -నబి ఊరేగింపు వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎలాంటి అవంఛానియ సంఘటనలు జరగకుండా అందరూ సహకరించాలని సూచించారు.కుల మతాలకు అతీతంగా పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకునప్పుడే అందరూ సంతోషంగా ఉంటారని అన్నారు.ఎవ్వరైనా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే చట్ట రిత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీసులు అధికారులు,ముస్లిం మతపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మకు నాయకులు నివాళులు

ఘట్‌కేసర్‌లో చాకలి ఐలమ్మకు నివాళులు అర్పిస్తున్న ముత్యాల్‌యాదవ్, రజకసంఘ నాయకులు

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త: చాకలి ఐలమ్మ పోరాటపటిమ నేత మహిళా సమాజానికి స్ఫూర్తినిస్తుందని మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్‌లో బుధవారం తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు-వీరనారీ చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం ఆవరణలో ఐలమ్మ ప్లెక్సీకి ముత్యాలుయాదవ్‌తో పాటు రజక సంఘం నాయకులు పూలమాళ వేసి నివాళులు అర్పించారు. అనంతరం రజక సంఘం భవనంలో జరిగిన కార్యక్రమంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా అందించిన సేవలను నాయకులు కొనియాడారు. ఈకార్యక్రమంలో గడ అంజనేయులు, బోయపల్లి కృష్ణ, పొట్లచెరువు శ్రీరాములు, నాగరాజు, ప్రకాష్, దేవయ్య, బాబు, సంపత్, శరత్, సాయితేజ, సుమిత్, సాయి, భాను తదితరులు పాల్గొన్నారు.

పేదప్రజల కోసం నాజీవితం అంకితం

-అంతర్వేది దేవాలయంలో ప్రత్యేక పూజలు

-బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి

గుమ్మడిదల, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:

ప్రజలకు అండగానిలిచి సేవలందించడమే తన జీవితలక్ష్యమని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి స్పష్టంచేశారు. బుధవారం తన జన్మదినం సందర్భంగా ఉమ్మడి జిన్నారంమండలంలోని ముఖ్యనాయకులు, పార్టీ కార్యకర్తలతోకలిసి అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని దర్శించి ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. దేవాలయ వేదపండితులు ఘనంగా పూజలు జరిపి గోవర్ధన్ రెడ్డికి ఆశీర్వచనాలు అందించారు. ఈసందర్భంగా గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధానధ్యేయమని, ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటూ వారి అభ్యున్నతికోసం కృషిచేయడమే తన జీవితలక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి జిన్నారం మండల ప్రముఖ నాయకులు, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి శ్రీకారం

రామచంద్రాపురం, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:

రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ఓల్డ్ రామచంద్రాపురంలో 14లక్షల రూపాయలతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణపనులకు కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్‌కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ జలమండలి అధికారులతోకలిసి పూజాకార్యక్రమాలు నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా కార్పొరేటర్ పుష్పనగేష్ మాట్లాడుతూ బస్తా దర్శన్‌లో ప్రజలవినతి మేరకు అండర్‌గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో జలమండలి డిజిఎం శివకృష్ణ, ఆత్మకమిటీ డైరెక్టర్ కావాలి నగేష్, నవీన్ గౌడ్, మైనార్టీ అధ్యక్షులు హబీబ్ జానీ, అప్పల భాస్కర్, చిగురు శ్రీను, సంతోష్, రఫీక్, రాజేష్, శివకుమార్, రంజీ, రఫీ, శ్రీనివాస్, హన్మంతు, ఎస్ఎస్ కేశవులు తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మ విగ్రహానికి కార్పొరేటర్ పుష్ప నివాళులు...

శ్రీనివాస్‌నగర్ కాలనీలో సండే మార్కెట్ బాలవిహార్ పార్క్ వద్ద ఉన్న ఐలమ్మ విగ్రహానికి పురస్కరించుని కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ రజకసంఘం నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఆత్మకమిటీ డైరెక్టర్ కావాలి నగేష్, మాజీ ఎఎంసి డైరెక్టర్ ఐలాపూర్ ఐలేష్, పీటర్ పాల్స్, మైనార్టీ అధ్యక్షులు హబీబ్ జానీ, శాంతమ్మ, నవీన్‌గౌడ్, బైకన్ నవీన్‌యాదవ్, రాంజీ, చాకలి నర్సింహ, చాకలి శ్రీను, నర్సింహా హన్మంతు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

దర్గా ఉత్సవాల్లో సెట్వీన్ చైర్మన్

-దర్గాకు చాదర్‌ను బహుకరించిన చైర్మన్ గిరిధర్‌రెడ్డి

జహీరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:

మండలపరిధిలోని శేఖాపూర్‌లో వైభవంగా కొనసాగుతున్న హజ్రత్‌షేక్ షాబుద్దీన్ షయీద్ ఉర్స్ ఉత్సవాల్లో బుధవారం రాష్ట్ర సెట్వీన్ చైర్మన్ ఎన్.గిరిధర్‌రెడ్డి కాంగ్రెస్‌పార్టీ నాయకులు డాక్టర్ సిద్దం ఉజ్వల్‌రెడ్డితో కలసి దర్గాను దర్శించుకుని చాదర్‌ను సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గ్రామంలో దర్గా ఉత్సవాలు ఘనంగా కొనసాగడం ఆనందంగా ఉందని నిర్వాహకులను కొనియాడారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ బాధ్యులు కియర్‌యాపై, సిడిసి చైర్మన్ ముబీన్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షులు ఇమామ్ పటేల్, శేఖాపూర్ గ్రామ మాజీ ఎంపిటిసి సభ్యులు నర్సింహులు, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు నాగిరెడ్డి, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, అక్బర్, హర్షవర్ధన్‌రెడ్డి, అశ్విన్‌పాటిల్, జగదీశ్వర్‌రెడ్డి, నథానెయల్, రుఫ్, బి.మల్లికార్జున్, హర్షద్‌పటేల్, రాజు నాయక్, రవీందర్‌చౌహన్, హఫీజ్, అక్షయ్‌జాడే జుబేర్‌పటేల్, బి.గోపాల్, గౌసోద్దిన్‌పటేల్, నిజాం, జగన్, రబ్బానీ, దర్గా ఉత్సవకమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



చాకలి ఐలమ్మ వర్ధంతి పురస్కరించుకొని మైలర్ డేవ్ పల్లి డివిజన్ వరిధిలోని శివాజీ చౌక్ వద్ద లక్ష్మీగూడా రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, రజక సంఘం నేతలు పాల్గొన్నారు

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

మనూర్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:

మండలపరిధిలోని బాధల్‌గావ్‌లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతిన నిర్మించుకోవాలని లబ్ధిదారులకు ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో విజయ్‌కుమార్, డా.అమృత్, ప్రభుయాదవ్, నర్సింలు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

సైబర్‌నేరాల పట్ల జాగ్రత్తలు అవసరం

సైబర్‌నేరాలపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

పుల్‌కల్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:

సైబర్‌నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని పోలీసులు సూచించారు. బుధవారం మండలపరిధిలోని ముదిమాణిక్యం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో పుల్‌కల్ జమ్మిదార్ నర్సింలు ఆధ్వర్యంలో పోలీ సులు విద్యార్థులకు సైబర్‌నేరాలపై అవగాహన కల్పించారు. చిన్న చిన్న తప్పిదాలు, తొందరపాటుతో సైబర్‌నేరాలకు గరయ్యే అవకాశాలు ఉన్నాయని, గుర్తుతెలియని వారి ఫోన్‌లింక్‌లను ఓపెన్‌చేయరాదని, గుర్తుతెలియని వారికి ఓటిపిలు చెప్పకూడదని సూచించారు. సైబర్‌నేరగాళ్ల వలలోపడితే వెంటనే పోలీసులను సంప్రతించాలని సూచించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నర్సింలు, కానిస్టేబుళ్లు నరేష్, శకుంతల, సరస్వతి పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణం పనులు ప్రారంభం

-రూ.60లక్షలతో నిర్మాణం పనులు

-ముదిరాజ్‌సంఘం అధ్యక్షులు పట్లూరి శివశేఖర్

పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణం పనులు ప్రారంభించిన దృశ్యం

జోగిపేట, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:

జోగిపేటలోని ముదిరాజ్ సంఘం ఆవరణలో పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణం పనులను బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా జోగిపేట ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పట్లూరి శివశేఖర్ మాట్లాడుతూ ఆరు నెలలలోపు ఈ ఆలయం నిర్మాణం పూర్తి చేస్తామని, రూ.60లక్షలతో ఆలయ నిర్మాణం పనులు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఇందకోసం దాతల నుంచి విరాళాలు సేకరిస్తామన్నారు. ముదిరాజుల కులదైవమైన పెద్దమ్మతల్లి గుడి నిర్మాణానికి ముదిరాజ్ కులపెద్దలు తమకు తోచినవిధంగా సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. కాగా నిర్మాణం పనుల అవసరం నిమిత్తం బోరు కూడా వేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి తుపాకుల సునీల్‌కుమార్, యూత్ అధ్యక్షులు డాకూరి శంకర్, ముదిరాజ్ కులపెద్దలు ఉల్వల మాణయ్య, సత్తయ్య, ఉల్వల వెంకటేశం, నర్రనాగేశ్, యాదగిరి, డాకూరి రాజేశ్, బూతపల్లి సత్యం, గడ్డమీది శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి కొండంత భరోసా

చిన్నశంకరంపేట, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:

పేదింటి ఆడపడుచులకు కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ పథకాలు కొండంత అండగా ఉన్నాయని మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. బుధవారం చిన్నశంకరంపేటలో లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి 33, షాదీ ముబారక్ 6 చెక్కులు, రూ.39,04,526 విలువగల చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు పేదప్రజలకు వరంలాంటివని, ఆడబిడ్డల కుటుంబాల్లో ప్రభుత్వ పథకాలు వెలుగు నింపుతున్నాయన్నారు. నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మాలతి, ఎంపిడివో దామోదర్, నాయకులు రాజిరెడ్డి, జీవన్, కోడూరి రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ దంపతులను సన్మానించిన చంద్రశేఖర్‌రెడ్డి

ఉపాధ్యాయ దంపతులను సన్మానిస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి

మనూర్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:

మండల పరిధిలోని బాదల్‌గావ్ గ్రామంలోని పాఠశాల ఉపాధ్యాయులు అంజయ్య పదవీవిరమణను పురస్కరించుకుని బుధవారం ఏర్పాటుచేసిన అభినందన వీడ్కోలుసభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి హాజరై పదవీవిరమణ పొందిన అంజయ్య దంపతులను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో నాగన్నపాటిల్, విజయ్, ఆకాష్, బి.రాజు, రఘుపాటిల్, అంజయ్య, ఉపాధ్యాయులు సతీష్, మధుసూదన్‌రెడ్డి, వెంకటేశం, రాజు తదితరులు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కును అందచేసిన మల్లారెడ్డి

చౌటకూరు, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:

అనారోగ్యానికి గురైన మండల పరిధిలోని వెండికోల్ గ్రామానికి చెందిన చాకలి సాయిరాంకు మెరుగైనవైద్యం అందుకునేందుకు బుధవారం గ్రామ కాంగ్రెస్‌కమిటీ అధ్యక్షులు మల్లారెడ్డి రూ.60వేల సిఎంఆర్ఎఫ్ చెక్కును అందచేశారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖామంత్రి సి.దామోదర్ రాజ నర్సింహ సూచనలమేరకు మల్లారెడ్డి సాయిరాంకు చెక్కును అంద చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు ప్రసాద్, యువజన విభాగం అధ్యక్షులు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ దంపతులను సన్మానించిన ఎమ్మెల్యే



అంజయ్య దంపతులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

మనూర్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:

పదవీవిరమణ పొందిన మండలపరిధిలోని బాధల్‌గావ్ పాఠశాల ఉపాధ్యాయులు ఆర్.అంజయ్య దంపతులను బుధవారం ఆత్మీయ వీడ్కోలుసభలో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అంజయ్య విధినిర్వహణలో అందించిన సేవలను ఎమ్మెల్యే కొనియాడారు. సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటూ నేటితరం విద్యార్థులకు, యువతకు వారి బంగారుభవిష్యత్తుకు మార్గదర్శనాలు, సూచనలుచేస్తూ ఉండాలని అంజయ్యకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయసంఘాల నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వంటేరుకు పలువురు నాయకుల పరామర్శ

జగదేవ్‌పూర్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ఎఫ్‌డిసి మాజీచైర్మన్, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి మాతృమూర్తి వంటేరు వజ్రమ్మ ఇటీవల మృతి చెందగా విషయంతెలుసుకున్న పలువురు రాజకీయనాయకులు బుధవారం జగదేవ్‌పూర్ మండలపరిధిలోని ప్రతాప్‌రెడ్డి స్వగ్రామమైన దౌలాపూర్‌లో వారికుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢసానుభూతి ప్రకటించారు. అనంతరం వజ్రమ్మ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో మెదక్ ఎంపి రఘునందన్‌రావు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి, నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీచైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి, జగదేవ్‌పూర్ మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కేశిరెడ్డి రవీందర్‌రెడ్డి, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు దాసరి ఐలయ్యయాదవ్, నాయకులు బీమరి గణేష్, గజ్వేల్ మాజీ ఎఎంసి వైస్‌చైర్మన్ రాచమల్ల ఉపేందర్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ, బిఆర్ఎస్, బిజెపి పార్టీల మండలనాయకులు తదితరులు ఉన్నారు.

భవనాల ప్రమాణాలను వెంటనే పరిశీలించాలి

-నారాయణఖేడ్ కెవిపిఎస్ జిల్లా నాయకులు

మాట్లాడుతున్న కెవిపిఎస్ నాయకులు

నారాయణఖేడ్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:

పాఠశాల, హాస్టల్ భవనాల స్టాండర్డ్స్‌ను వెంటనే పరిశీలించాలని నారాయణఖేడ్ కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సంతోష్, కొఠారి నర్సింలు, సహాయ కార్యదర్శి గణపతి, అంబేద్కర్‌సంఘం నారాయణఖేడ్ తాలూకా అధ్యక్షులు కాన్సిరాంలు మాట్లాడుతూ సంగారెడ్డిజిల్లా మునిపల్లిమండలం లింగంపల్లి ఆశ్రమ పాఠశాల హాస్టల్ బిల్డింగ్ కుప్పకూలిన సంఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. భారీ వర్షాలకు గోడలన్నీ తడిసి కుప్పకూలినట్టు అర్థమవుతుంది. భారీ వర్షాలు పడిన ఇటువంటి సమయంలో పాతకాలం నాటి కట్టడాలను వాటి సామర్థ్యాన్ని పరీక్షించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే ఈభవనం కుప్పకూలిందనేది చాలాస్పష్టంగా అర్థం అవుతుంది. స్కూలు నడుస్తున్న సమయంలో హాస్టల్ భవనం కూలిపోవడంతో పిల్లలకు ఎటువంటి ప్రాణహాని జరగలేదు. ఒకవేళ రాత్రిపూట కూలిపోయి ఉంటే ఘోర ప్రమాదం జరిగి ఉండేది. ఇప్పటికైనా ప్రభుత్వ హాస్టల్లో శిథిలావస్థకు చేరిన భవనాల లిస్టు తయారుచేసి వాటి సామర్థ్యాన్ని పరీక్షించి అక్కడి విద్యార్థులను ఉంచడమా లేదా తరలించడం లాంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. గాయపడిన ముగ్గురు విద్యార్థులు జహీరాబాద్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారని తెలిసింది. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించాలని కెవిపియస్ నారాయణఖేడ్ కమిటీ సభ్యులు డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు ఉమెన్ రైట్స్ అధ్యక్షులు డాక్టర్ బాబు, రాహుల్, రాకేష్, భాను, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

ఎంపిటిసి, జడ్పిటిసి ఓటరు తుది జాబితా విడుదల



కోట్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఓటరు తుది జాబితా విడుదల చేసిన ఎంపీడీఓ డ్యానియెల్,

.కోట్‌పల్లి, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:

కోట్‌పల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీటీసీ, జడ్పీటీసీ, తుది ఓటరు జాబితా ప్రచురించామని ఎంపీడీఓ డ్యానియెల్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఎంపీటీసీ, జడ్పీటీసీ, పోలింగ్ స్టేషన్ల తుది ఓటరు జాబితా మండల పరిషత్ కార్యాలయంలో ప్రచురించామన్నారు. మండలంలో 7, ఎంపీటీసీ స్థానాలు, 1, జడ్పీటీసీ, తుది జాబితా విడుదల చేయడం జరిగిందన్నారు. మండల వ్యాప్తంగా మొత్తం, 21427, ఓటర్లు గాను పురుషులు 10492, స్త్రీలు 10935, ఉన్నారన్నారు. మండలంలో 43, పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని వారు పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో ఎంపీడీఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి : ఎస్ఐ భరత్‌కుమార్‌రెడ్డి

పూడూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :

ఈనెల 13వతేదీన నిర్వహించే జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని చెన్‌గోముల్ ఎస్ఐ భరత్‌కుమార్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.కక్షిదారులమధ్య రాజీ కుదిరితే ఇరువర్గాలలో ఎవరు కూడా ఓటమీచెందినట్లు కాదని వివరించారు.క్షణికావేశంలో చేసిన తప్పులకు కోర్టుల చుట్టూ తిరిగేబదులు లోక్‌అదాలత్‌లో రాజీ కుదుర్చుకుంటే ఇరువర్గాలకుకూడా ప్రయోజనం ఉంటుందన్నారు. న్యాయవ్యవస్థ అధ్వర్యంలో కేసులను రాజీ పద్ధతిలో పరిష్కరించుకోవచ్చని,ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలనా ఆయన కోరారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న జిల్లా విద్యాధికారి సుశీంద్రరావు

జిల్లేడు చౌదరిగూడెం, సెప్టెంబర్ ,10, (ప్రభాతవార్త):

జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులను జిల్లా విద్యాధికారి సుశీంద్రరావు సన్మానించారు. చౌదరిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు శంకర్, ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు శివలింగమ్మలు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైయారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, అధికారులు ఉత్తమ ఉపాధ్యాయులను అభినందించారు.

ఉపాధ్యాయులు సమాజ అబివృద్ధికి పునాదులు వేయాలి

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి.

దోమ.సెప్టెంబర్ 10 ప్రభాతవార్త.

ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవపదమని అలాంటి ఉపాధ్యాయుడు విద్యార్థులను తీర్చిదిద్ది సమాజ అబివృద్ధికి కృషి చేయాలని పర్గి ఎమ్మెల్యే టి.రాంమోహన్‌రెడ్డి అన్నారు.బుదారం నాడు దోమ మండల కేంద్రంలోని రైతువేదిక భవనంలో మండల ఉత్తమ ఉపాధ్యాయులనుసన్మానించి అవార్డులు అందజేశారు.ఈ సందర్భముగ ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల అంకితభావంత్యాగంతో అనేక మంది విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దారని కొనియాడారు.సమాజానికి వెలుగునిచ్చెఉప్యాయున్ని అందరు గౌరవించాలని సూచించారు.పాఠశాలలో విద్యార్థుల చదువు,క్రమశిక్షణతో ప్రత్యేక శ్రద్ధచూపుతూ పాఠశాలను మండల ఉత్తమ పాఠశాలగా గుర్తింపు తీసుకురావాలని ఉప్యాయులకు తెలియజేశారు.మారుతున్న టెక్నాలాజీకి అనుగుణంగా విద్యాబోదన జరిపి విద్యార్థులను అబివృద్దిలోకి తీసుకువచ్చెందుకు ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాదికారివెంకట్,యంపిపివో గ్యామా,మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు విజయకుమార్‌రెడ్డి,ఎఎంసి డైరెక్టర్ ప్రభాకర్‌రెడ్డి,ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

ఇళ్లు కోల్పోతున్న వారిని ప్రభుత్వం ఆదుకోవాలి

కొడంగల్ రూరల్, సెప్టెంబరు 10 (ప్రభాతవార్త:

కొడంగల్ మున్సిపాలిటీలో చేపడుతున్న రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోతున్న వారిని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరారు. బుధవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ ఆథారిటీ ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొడంగల్ పట్టణంలోని గాంధీనగర్ కాలనీకి చెందిన 75 కుటుంబాలు రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోవాల్సి వస్తుందని, ప్రభుత్వం తమకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూర్ చేసి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు బుస్స చంద్రయ్య, రమేశ్‌బాబు, మాజీ సర్పంచ్ రమేశ్‌బాబు, జగన్‌మోహన్, మొగులప్ప, శ్రీనివాస్, నియాజ్, జావీద్, శ్రీనివాస్, బాధితులు ఎల్లమ్మ, లక్ష్మణ్, పకీరప్ప, మాల వెంకటమ్మ, రాంపూరం సాయిలు పాల్గొన్నారు.

ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం : ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితాఇంద్రారెడ్డి, తదితరులు.

మహేశ్వరం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ పాత్ర కీలకమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్రపోషించిన చాకలి ఐలమ్మ తెలంగాణ పోరాట స్ఫూర్తికి నిదర్శనమన్నారు. తొలి భూ పోరాటానికి నాంది పలికిన విప్లవ నిప్పుకణిక ఐలమ్మ అని కొనియాడారు. భుక్తికోసం తిరుగుబాటు చేసి ప్రజా వ్యతిరేక పాలనపై దండెత్తినారని, చాకలి ఐలమ్మ పోరాటాలను, త్యాగాలను భావితరాలకు అందించాలనే ఉద్దేశంతోనే కేసీఆర్ ప్రభుత్వంలో చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతిలను ప్రతి సంవత్సరం అదికారికంగా నిర్వహించాలని నిర్ణయించారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎంపిడిఓ, రజకసంఘం ప్రతినిధులు

చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మాజీ సర్పంచ్ యన్నం శ్రీధర్ రెడ్డి

మేడ్చల్‌లోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మున్సిపల్ అధికారులు

మేడ్చల్‌లో సాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కాంగ్రెస్ నేతలు

పరిగి పట్టణంలోని ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా,పాల్గొన్న అధికారులు, నాయకుల దృశ్యం

చాకలి ఐలమ్మకు ఘన నివాళి

ఆమనగల్లు మండలంలో...

ఆమనగల్లు, సెప్టెంబర్10, ప్రభాతవార్త: భూపోరాటానికి నాంది పలికిన వీరవనిత చాకలి ఐలమ్మ ఆశయాలు, సిద్ధాంతాలు అన్ని తరాల వారికి అనుసరణీయమని ఎంపిడిఓ కుసుమ మాధురి అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ ఎంతో తెగువ చూపారని కొనియాడారు. బుధవారం చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలను స్థానిక రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రజక సంఘం రాష్ట్ర ప్రతినిధి ఎన్ఎన్ఆర్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు ఎంపిడిఓ మాధురి కుసుమ ముఖ్య అతిథిగా హాజరై నారు. ఈసందర్భంగా వారు చాకలి ఐలమ్మ జీవితం ఆదర్శనీయమని కొనియాడారు. కార్యక్రమంలో పాపిశెట్టి రాము, అంజయ్య, నరసింహ్మ, రమేశ్, కృష్ణయ్య, రాములు, లింగం, పాతకోట శ్రీశైలం, అయోధ్య , నాయకులు మండ్లి రాములు, చందునాయక్, అంజ్యనాయక్ తదితరులు ఉన్నారు.

కేశంపేట మండలంలో...

కేశంపేట సెప్టెంబర్ 10 ప్రభాతవార్త : నేటి సమాజంలో యువతకు స్ఫూర్తి ప్రదాత చాకలి ఐలమ్మ అని కేశంపేట మాజీ సర్పంచ్ యన్నం శ్రీధర్ రెడ్డి అన్నా రు. కేశంపేట మండలంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆజాం అలీ, ఎంపీడీవో రవి చంద్ర కుమార్ రెడ్డి, ఎంపీఓ కిష్టయ్య, ఎస్సై రాజ్ కుమార్, చాకలి రాములు,బాల్ రాజు,చాకలి వెంకటయ్య, జంగయ్య, శీను,రాజు, నరసింహ,శ్రీనివాసులు, శీను, శంకర్, దేశావులు,శేఖర్, కృష్ణయ్య, సాయిలు, సత్యం, రోశయ్య,లాలయ్య,నర్సింలు, మల్లేష్, మండల పరిధిలోని రజక సోదరులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్‌లో...

మేడ్చల్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త ఃి తెలంగాణ రాష్ట్రంలో అరాచకపు నిజాం పాలనకు వ్యతిరేకంగా రైతుల హక్కుల కోసం పోరాడిన వీర మహిళ చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ చంద్ర ప్రకాష్ మేడ్చల్‌లో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.అనంతరం మాట్లాడుతూ ఐలమ్మ వ్యవసాయ కార్మికుల పక్షాన నిలిచి భూ హక్కుల కోసం పోరాటం చేసి తన అజేయతను చాటుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో

సాయుధ పోరాట వీరనారి, చాకలి ఐలమ్మ వర్ధంతిని మేడ్చల్‌లో కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్‌లోని ఆమె విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి, ఏ బ్లాక్ మాజీ అధ్యక్షులు సింగారేణి పోచయ్య, మాజీ కౌన్సిలర్ దేవరాజ్, నాయకులు సద్ది సుదర్శన్ రెడ్డి, దుర్గం వెంకటేష్ ముదిరాజ్, రాజశేఖర్ రెడ్డి, ట్రైలర్ రాజు, రంజిత్ రెడ్డి, వైభవ్, సతీష్, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

పరిగి పట్టణంలో...

పరిగి సెప్టెంబర్ 10 ప్రభాతవార్త : చాకలి ఐలమ్మ వర్ధంతి పరిగి పట్టణంలోని ఐలమ్మ విగ్రహానికి పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు..తొలితరం తెలంగాణ రైతాంగ సాయుధ ఉద్యమారాలు ఐలమ్మ అని, తన పోరాటమే అందరికీ స్ఫూర్తి అని మహేష్ రెడ్డి అన్నారు.. తెలంగాణ ఆస్తిత్వాన్నీ ప్రజల్లో బలపరిచిన పోరాటయోధురాలు, చాకలి ఐలమ్మ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో పరిగి మండల మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు,పాల్గొన్నారు...

మేడ్చల్ కలెక్టరేట్‌లో...

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 10, ప్రభాతవార్త

సమాజంలో అణచివేతలకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ యువతకు స్ఫూర్తిదాయకమని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా పేర్కొన్నారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించి చిత్రపటానికి పూలమాల వేసి అదనపు కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేశారు. ఆమెతో పాటు పలువురు అధికారులు, నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు. జిల్లా బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా మాట్లాడుతూ చాకలి ఐలమ్మ సామాజిక సమానత్వం కోసం తన జీవితాన్ని త్యాగం చేశారని, ఆమె పోరాటం సమాజంలోని ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు. యువత ఐలమ్మ ధైర్య సాహసాలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, జిల్లా బిసి సంక్షేమ అధికారి ఝాన్సీరాణి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కాంతమ్మ, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి వినోద్‌కుమార్, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నర్సింలు యాదవ్

-మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును కలిసిన కమిటీ

శామీర్‌పేట, సెప్టెంబరు 10, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ కమిటీల చైర్మన్ల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్ ఎన్నికయ్యారు. బుదవారం ఆయన శామీర్‌పేటలో ఈ విషయాన్ని విలేకరులకు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలోని మార్కెట్ కమిటీల చైర్మన్ల ఫోరం రాష్ట్ర కమిటీని వివిధ జిల్లాల్లోని పలు మార్కెట్ కమిటీల చైర్మన్ల సమావేశమై రాష్ట్ర కమిటీని ఎన్నుకోవటం జరిగిందని ఆయన తెలిపారు. ఆ కమిటీ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బి.నర్సింలుయాదవ్ (మేడ్చల్ ఎఎంసి చైర్మన్)ను చైర్మన్లు ఎన్నుకున్నట్లు తెలిపారు. దీంతో రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్ నగరంలో రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావును మర్యాదపూర్వకంగా ఎన్నికైన కమిటీ వారితో కలిసి ఆశీస్సులు అందుకోవటం జరిగిందని ఆయన తెలిపారు. అయితే తెలంగాణలోని వ్యవసాయ మార్కెట్ కమిటీల చైర్మన్ల రాష్ట్ర ఫోరం కమిటీని ఎన్నుకోవటం జరిగిందని అన్నారు. ఆ ఫోరం కమిటీ రాష్ట్ర చైర్మన్‌గా నిజామాబాద్ జిల్లా ఎఎంసి చైర్మన్ ముప్ప గంగారెడ్డి, ఆ ఫోరం ప్రధాన కార్యదర్శిగా బొమ్మల పల్లి నర్సింలుయాదవ్ (మేడ్చల్ ఎఎంసి చైర్మన్),గౌరవాధ్యక్షులుగా గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డిలను ఎన్నుకోవటం



తెలంగాణ మార్కెట్ కమిటీ చైర్మన్ల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బొమ్మల నర్సింలుయాదవ్ ఎన్నికై రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును కలిసి ఆశీస్సులు అందుకున్న దృశ్యం

జరిగిందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును ఆయన కార్యాలయంకు వెళ్లి కలిసినట్లు ఆ తరువాత మంత్రి నూతనంగా ఎన్నికైన వారిని అభినందించారని అన్నారు. ఆ తరువాత మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు అందుకోవటం జరిగిందని ఆ ఫోరం కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.నర్సింలుయాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పలువురు చైర్మన్లు, డైరక్టర్లు కూడ పాల్గొన్నారు.

ఆడిట్ పేరుతో మహిళా సంఘాల నుంచి అక్రమ వసూళ్లను నిలిపివేయాలి

-మేడ్చల్ జిల్లా సిఐటియు అధ్యక్షులు ఎర్ర అశోక్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 10, ప్రభాతవార్త

ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు లేకుండ నిజాంపేట్, జవహర్‌నగర్ మున్సిపాల్టీలలో ఉన్న స్వయం సహాయక మహిళా సంఘాల (ఎస్‌హెచ్‌జి) గ్రూపుల నుంచి ఆడిట్ పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని దీన్ని వెంటనే నిలిపివేయాలని మేడ్చల్ జిల్లా సిఐటియు అధ్యక్షులు ఎర్ర అశోక్ డిమాండ్ చేశారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద సిఐటియు నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. కలెక్టరేట్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో మహిళా సంఘాల ప్రతినిధులు, ఆ తరువాత జిల్లా పిడిని కలిసి వినతిపత్రాన్ని వారు అందజేశారు. ఆడిట్ పేరుతో ఒకొక్క గ్రూపు నుంచి 2నుంచి 3వేల రూపాయల వరకు అక్రమంగా వసూల్ చేస్తున్నారని జిల్లా సిఐటియు అధ్యక్షులు అశోక్ ఆరోపించారు. ఆడిట్ రిపోర్టు ఇవ్వకుండా తీసుకున్న డబ్బులకు రశీదులు ఇవ్వకుండ ఎస్‌హెచ్‌జిల నుంచి అక్రమంగా ఆడిట్ పేరుతో డబ్బులు వసూల్ చేస్తున్నారని ఆయన విమర్శించారు. మేల్ ఆడిటర్స్‌ను ఏర్పాటు చేసి మహిళలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఇదీ ఎంత వరకు సబబు అని ఆయన ప్రశ్నించారు. స్త్రీనిధి పేరుతో సోషల్ ఆడిట్ జరిగినపుడు గ్రూపులో ఉన్న విఒ లేదా ఎస్‌హెచ్‌జి ఎవరైనా డబ్బులు కట్టపోతే దానికి ఆర్‌పిలను బాధ్యులను చేసి వారి జీతాల నుంచి డబ్బులు కట్ చేస్తున్నారని ఇదీ దుర్మార్గం అని ఆయన విమర్శించారు.

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద స్వయం సహాయక మహిళా సంఘాల (ఎస్‌హెచ్‌జి) ప్రతినిధులతో కలిసి ఆందోళన వ్యక్తం చేసి, జిల్లా పిడికి వినతిపత్రాన్ని అందజేసిన జిల్లా సిఐటియు అధ్యక్షులు ఎర్ర అశోక్,పాల్గొన్న మహిళా సంఘాల ప్రతినిధుల దృశ్యం

వెంటనే ఆడిట్ పేరుతో అక్రమంగా వసూల్ చేయటాన్ని వెంటనే నిలిపివేయాలని లేకుంటే మహిళా సంఘాలతో సిఐటియు ఆధ్వర్యంలో పోరాటాలు, ఆందోళనకు దిగుతామని సంబంధిత అధికారులను జిల్లా అధ్యక్షులు అశోక్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షురాలు ఎన్.బాలమణి, కార్యదర్శి నంద, ఇందిరా, జ్యోతి, లక్ష్మి, కవిత, కృష్ణవేణి, అనిత, సుజాత, లత, మంజుల తదితరులు పాల్గొన్నారు.

కాలుష్యంపై అధికారులు చెరువు, వాగుల సందర్శన

-చేపల మృత్యువాతపై విచారణ..ఎస్‌టిపిల అవసరం

ఎరుమల్లెవాగును పరిశీలిస్తున్న వివిధ శాఖల అధికారులు

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త: కాలుష్యం కారణంగా ఎదులాబాద్ లక్ష్మినారాయణచెరువులో చేపలు చనిపోవడంపై అధికారులు విచారణ జరిపారు. జవహర్‌నగర్ డంపింగ్‌యార్డు, చర్లపల్లి పారిశ్రామికవాడల నుంచి వ్యర్థరసాయన జలాలు బొంతకుంట, ఎరుమల్లెవాగుల ద్వారా లక్ష్మినారాయణ చెరువులో కలిసి నీరంతా పూర్తిగా విషపూరితంగా మారి చేపలు మృత్యువాత పడ్డాయి. ఈసంఘటనపై ఎదులాబాద్ మత్స్యకారులు జిల్లా కలెక్టరేట్ వద్ద ఆందోళన చేసి ప్రజావాణిలో కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ మనుచౌదరి చేపల మృతిపై విచారణకు ఆదేశించారు. ఈమేరకు జిల్లా మత్స్యశాఖ అధికారి సుకీర్తి, ఘట్‌కేసర్ తహశీల్దార్ డిఎస్. రజిని, మున్సిపల్ కమిషనర్ పంజాల రాజేశ్‌గౌడ్, జిల్లా ఇరిగేషన్ అధికారి సునీత, డిఈ చెన్నకేశవరెడ్డి, ఏఈ పరమేశ్‌లు ఘణాపూర్ వైపు చేపలు చనిపోయిన లక్ష్మినారాయణ చెరువు, ఘట్‌కేసర్‌లో ఎరుమల్లెవాగులను పరిశీలించారు. చెరువులోకి కాలుష్యపు నీటి నివారణకు గాను చర్యలు తీసుకునేందుకు నీటి శుద్ది (ఎస్‌టిపి) ప్లాంట్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను అధికారులు తీసుకువచ్చారు. వాగులో ఎక్కడెక్కడ కాలుష్యపు జలాలు చేరుతున్నాయనే దానిపై వారు పలుచోట్ల సందర్శనలు చేశారు. మత్స్యకారులు చెరువులో కలు షిత జలాల కారణంగా చేపలకు, పంటలకు జరుగుతున్న నష్టాలను అధికా రులకు తెలియజేశారు. ఎరుమల్లెవాగు, నారాయణరావుచానల్‌ల ద్వారా కలుస్తున్న కాలుష్యపు వ్యర్థరసాయన జలాలతో లక్ష్మినారాయణచెరువు పూర్తిగా విషతుల్యంగా మారిందని ప్రభుత్వం నీటి ప్రక్షాళనకు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

తల్లిదండ్రులు జన్మనిస్తే ..గురువులు జీవితాన్నిస్తారు

-ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

-ఘనంగా ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

గురుపూజోత్సవంలో ఉపాధ్యాయులను సన్మానించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,ఎంఈఓ శంకర్ రాథోడ్,తదితరులు

అత్తాపూర్ సెప్టెంబరు10,ప్రభాతవార్త : గురుసాక్షాత్ పరబ్రహ్మ తస్మైశ్రీ గురువే నమ ఈ ప్రపంచంలో గురువే సమస్తం విద్యాబుద్ధులు నేర్పి మన ఎదుగుదలకు తోడ్పడే గురువులకు మనం ఎంతిచ్చినా రుణం తీర్చుకోలేమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.ఎంఈఓ శంకర్ రాథోడ్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ పరిధిలోని దుర్గా కన్వెన్షన్ లో గురుపూజోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.అతిథిగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హాజరై ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... తల్లి దండ్రులు జన్మనిస్తే ..గురువులు జీవితాన్నిస్తారని సమాజంలో గురువులపాత్ర ఉన్నతమైనదన్నారు.గురువులపై ప్రతి విద్యార్థి అంకితభావంతో ఉండాలన్నారు. చదువు చెప్పే వారు మాత్రమే గురువులు కాదని సన్మార్గంలో నడిపించే ప్రతి ఒక్కరూ గురువులేనని విషయాన్ని గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కిలమైందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ శంకర్ రాథోడ్, ఉపాధ్యాయులు,వివిధ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

మేకల దొగతనం...కేసు నమోదు

జిల్లేడు చౌదరిగూడెం, సెప్టెంబర్ ,10, ప్రభాతవార్త:

గుర్తు తెలియని వ్యక్తులు చేసిన మేకల దొగతనంపై జిల్లెడు చౌదరిగూడ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ విజయ్ తెలిపిన వివరాల ప్రకారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పెద్ద ఎల్కిచర్ల గ్రామానికి చెందిన యేన్మగడ్ల వెంకటయ్య అదే గ్రామానికి చెందిన జలీల్ వ్యవసాయ పొలంను కౌలుకు తీసుకుని తన వద్ద ఉన్న 60మేకలను పోషిస్తున్నాడు. అయితే ఎప్పటి లాగానే వెంకటయ్య షెడ్డులో మేకలను వదిలి సోమవారం రాత్రి ఇంటికి వచ్చాడు. మంగళవారం ఉదయం వెళ్లి చూడగా 30 మేకలు లేనట్లు గమనించాడు. ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్‌లో బుదవారం ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రైతు రుణమాఫీ అమలు చేయాలని రిలే నిరాహార దీక్షలు

-సంఘీభావం తెలిపిన మాజీ ప్రజాప్రతినిధులు, నేతలు

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ తహశీల్ కార్యాలయం ముందు బుధవారం రైతులు రిలేనిరాహారదీక్షలు చేపట్టారు. ఘట్‌కేసర్ సహకార సంఘంలో ఋణాలు పొందిన 1,189 మంది రైతులకు సంబంధించి ప్రభుత్వం ప్రకటించిన ఋణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉమ్మడి ఘట్‌కేసర్ మండల రైతు ఋణమాఫీ సాధన సమితి ఆధ్వర్యంలో రిలేనిరాహార దీక్షలకు పూనుకున్నారు. సమితి కన్వీనర్ కంట్లం గౌరీశంకర్, సొసైటీ డైరక్టర్లు రేసు లక్ష్మారెడ్డి, బీరెడ్డి ప్రవంతికృష్ణారెడ్డి, వడిత్య మహేందర్‌నాయక్, మాజీ ఉపసర్పంచ్ బొక్క సురేందర్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు గడీల సంజీవరెడ్డి, వేముల మహేశ్వర్‌గౌడ్, రైతు బస్వారెడ్డి, బీరెడ్డి రవీందర్‌రెడ్డి, కట్ట హరినాథ్‌రెడ్డిలు దీక్షలో కూర్చున్నారు. రైతులకు ఋణమాఫీ అమలు చేయాలని ఇటీవలే మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, మేడ్చల్ శాసనసభ్య

ఉత్తమ ఉపాధ్యాయులుగా మరాటి యాదయ్య

యాచారం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

యాచారం మండలం నందవనపర్తి గ్రామానికి చెందిన మరాటి యాదయ్యకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైనారు. ఇంజాపూర్ ఉన్నత పాఠశాలలో బయాలజికల్ సైన్స్ బోధన చేస్తున్న ఆయనకి ఉత్తమ ఉపాధ్యాయునిగా ఇంతకైనా సంబర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు తోటి ఉపాధ్యాయులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఎమ్మెల్సీ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు స్వీకరిస్తున్న ఉపాధ్యాయుల యాదయ్య

నంది వనపర్తిలో పందుల సమస్య పై తీర్మానం

సమావేశంలో మాట్లాడుతున్న బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి

యాచారం, సెప్టెంబర్10, ప్రభాతవార్త

యాచారం మండలం నంది వనపర్తిలో గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ అధ్యక్షతన బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సభలో గ్రామం నుంచి పందులను పూర్తిగా నిర్మూలించాలని తీర్మానించారు. ఐదు రోజుల్లోగా గ్రామం నుంచి పూర్తిగా పందులను తరలించాలని పందుల పెంపకం దారులకు నోటీసులు జారీ చేశారు. ఇదివరకే పందులను గ్రామం నుంచి తరలించాలని పలుమార్లు నోటీసులు జారీ చేశామని అయినా కూడా వారిలో స్పందన రాలేదని అన్నారు. ఇకమీదట గ్రామంలో పందులు కనిపిస్తే కఠిన చర్యలు ఉంటాయని పోలీస్ కేసులు పెట్టడానికి కూడా వెనకాడ పోమని హెచ్చరించారు. రైతులకు పంటపొలాల్లో ఇబ్బందులకు గురవుతున్నారు. వరి ధాన్యం బస్తాలు,ధాన్యం వెండబెట్టడం పందులతో ఇబ్బంది ఉందని రైతులు తీవ్ర నష్టం వాటిల్లిందని గ్రామంలో లక్షల రూపాయల పంట నష్టం జరుగుతుందని రైతులు ఎంత మొత్తుకున్న పట్టించుకోవడంలేదని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. చిన్నపిల్లల పందుల వలన అస్వస్థకు గురయ్యారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బి.యన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి, సహకార సంఘం డైరెక్టర్ మల్లారెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు నర్ర శ్రీశైలం, ముచ్చర్ల యాదగిరి, కరోబార్ నూకం మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

తుది ఓటరు జాబితా ప్రదర్శన

ఓటరు జాబితాను విడుదల చేస్తున్న ఎంపిడిఓ మాధురి కుసుమ

ఆమనగల్లు, సెప్టెంబర్10,ప్రభాతవార్త: ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ఆదేశాను సారం ఆమనగల్లు మండల జడ్పీటీసీ, ఎంపిటీసిల ఓటరు తుది జాబితాను అధికారులు బుధవారం ప్రదర్శించారు. అభ్యంతరాల అనంతరం రూపొందించిన జాబితాను మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపిడిఓ కుసుమ మాధురి కార్యాలయం సిబ్బంది కలిసి ప్రదర్శించారు. ఓటరు జాబితాతోపాటు పోలింగ్ స్టేషన్, 5 స్థానాల ఎంపిటిసిల పరిధి ఏరియా చిత్రాలు బహిరంగంగా ప్రదర్శించారు. మండలంలోని 13 గ్రామపంచాయతీలో 14,712 మంది ఓటర్లు ఉన్నారు. అందులో పురుషులు 7.401, స్త్రీలు 7311 మంది ఉన్నట్లు ఎంపిడిఓ తెలిపారు. అంతేకాకుండా మండల పరిధిలో 23 పోలింగ్ స్టేషన్‌లు ఎంపిక చేసినట్లు ఎంపిడిఓ మాధురి కుసుమ తెలిపారు. కార్యక్రమంలో ఎంపిఓ వినోద, సీనియర్ అసిస్టెంట్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ ప్రసన్న, ఝాన్సి, అటెండర్స్ రమేశ్, హఫీజ్, కంప్యూటర్ ఆపరేటర్ కవిత తదితరులు ఉన్నారు.

నాటిన మొక్కలన్నిటిని సంరక్షించాలి : ఎంపిడివో రాధారాణి

ప్రాంగణంలో మొక్కలు నాటుతున్న ఎంపీడీవో, సూపరిండెంట్, ఎంపీవో, ఏపీవో, సిబ్బంది

యాచారం,సెప్టెంబర్10, ప్రభాతవార్త

హరితహారంలో నాకు మొక్కలు అన్నిటిని సంరక్షించాలని అధికారులు ప్రజలు బాధ్యతగా ఉండాలని ఎంపీడీవో రాదారని అన్నారు. బుధవారం యాచారం మండలం కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలో సిబ్బందితో కలిసి ఎంపీడీవో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. హరిత హారంలో నాటిన మొక్కలన్నిటిని ప్రజలు అధికారులు అందరూ బాధ్యతగా ఉంటూ సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. మొక్కలు ప్రాణవాయువు లాంటి అని వాటిని పెంచాల్సింది అవసరం ఉందని ప్రతి ఇంట ఒక మొక్క పంట పొలం లో మొక్కలు, ప్రధాన రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటాలని కోరారు.

కుక్కలకు రేబీస్ వ్యాక్సినేషన్ శిబిరం

మేడ్చల్‌లో నిర్వహించిన కుక్కలకు రేబీస్ వాక్సినేషన్ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న మున్సిపల్ కమిషనర్ చంద్ర ప్రకాష్

మేడ్చల్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త ఃి

మేడ్చల్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో మేడ్చల్ పట్టణంలోని కేఎల్ఆర్ వెంచర్ శివాజీ విగ్రహం వద్ద బ్లూ క్రాస్ సంస్థ సహకారంతో కుక్కలకు వాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన మున్సిపల్ కమిషనర్ చంద్ర ప్రకాష్ఈ సందర్భంగా మాట్లాడుతూ పెంపుడు జంతువుల ఆరోగ్యం, పెంపుడు జంతువుల యాజమానుల ఆరోగ్యానికి కీలకమని, ఈ తరహా వాక్సినేషన్ కార్యక్రమాలు రెబీస్ వంటి ప్రాణాంతక వ్యాధులను నివారించడంలో ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో 286 కుక్కలకు వాక్సిన్ అందించినట్లు తెలిపారు. బ్లూ క్రాస్ సంస్థ వారు ఉచితంగా వాక్సిన్ అందించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బ్లూ క్రాస్ సంస్థ ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి

- రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి

, కోట్‌పల్లి, సెప్టెంబరు 10, ప్రభాతవార్త;

విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం నాడు కోట్‌పల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్‌వాడీ, చౌకధర దుకాణాలను కమిషన్ సభ్యులు భారతి,శారద అనంద్‌లతో కలిసి రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి సందర్శించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలు,మరియు అంగన్‌వాడీలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించెందుకు ప్రణాళిక బద్దంగా మెనూను రూపొందించిందని దానికి అనుగుణంగా మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. ప్రజల విద్యార్థుల సమస్యలను తెలిపెందుకు పాఠశాల. చౌక దుకాణాల ధర పట్టికలో అధికారుల ఫోన్ నెంబర్లుతో కూడిన పిర్యాదు పట్టికను అమర్చాలని అధికారులకు సూచించారు. అంగన్‌వాడీలలో పిల్లలతో పాటు గర్భిణీ స్త్రీలకు పోషకాహారాన్ని అందించాలన్నారు. ఎప్పటికప్పుడు రేషన్ నిల్వలను రిజిష్టరులలో నమోదు చేయాలని అదే విధంగా సరుకులపై గడువు తేదిని పరిశీలించాలన్నారు. ప్రాంథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు.అదే విధంగా మతా శిశు సంరక్షణ కార్డులో నమోదు చేసిన వివరాలను పరిశీలించిన కమిషన్ సభ్యులు సిబ్బందిని ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన ప్రజలు మండల కేంద్రంలో 24,గంటల పాటు వైద్య సేవలు ఉండాలని అదే విధంగా అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో డిఆర్డిఏ శ్రీనివాస్, వికారాబాద్ జిల్లా విద్యాధికారి రేణుకాదేవి, డీఎం హెచ్ఓ లలితాదేవి, డిడబ్ల్యూఏ కృష్ణవేణి, జిల్లా పౌర సరఫరాల

కోట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మధ్యాహ్నం భోజనం పరిశీలించి విద్యాధికారి చంద్రప్పతో మాట్లాడుతున్న రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి,

అధికారి సుదర్శన్, జిల్లా మేనేజర్ మోహన్ కృష్ణ, ఫుడ్ సెక్యూరిటీ అధికారి జగన్నాథ్, తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ డ్యానియెల్, మండల వైద్యాధికారి మేఘన, మండల విద్యాధికారి చంద్రప్ప, తదితరులు పాల్గొన్నారు.

పౌర సరఫరాల స్టాక్ పాయింట్‌ను పరిశీలించిన ఫుడ్ కార్పోరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి

వికారాబాద్, సెప్టెంబర్10, ప్రభాతవార్త ఃి జిల్లా కేంద్రంలోని పౌరసరఫరాల సంస్థ స్టాక్ పాయింట్‌ను కమిషన్ సభ్యులు భారతి, శారద, ఆనంద్ లతో కలిసి రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. కమిషన్ చైర్మన్ పర్యటనలో డిఆర్డిఏ శ్రీనివాస్, పౌరసరఫరాల అధికారి సుదర్శన్, జిల్లా మేనేజర్ మోహన్ కృష్ణ, ఫుడ్ సెక్యూరిటీ అధికారి జగన్నాథ్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి

శామీర్‌పేట, సెప్టెంబరు 10, ప్రభాతవార్త

శామీర్‌పేటలోని రాజీవ్‌రహదారిన ఉన్న నల్సార్ చౌరస్తా వద్ద, ఆరంజ్‌బౌల్-దర్గా చౌరస్తాల వద్ద రోడ్డు ప్రమాదాల నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని శామీర్‌పేట పోలీసులకు మేడ్చల్ జిల్లా బిజెపైఎం ఉపాధ్యక్షులు బోయిని శివ, పలువురు బిజెపి నాయకులు బుధవారం కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఆయా చౌరస్తాల వద్ద వాహనాల రద్దీ, అతివేగంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్లు, పలువురు ప్రాణాలు కోల్పోవటంతో పాటు పలువురు తీవ్రగాయాలకు కూడ గురికావటం జరుగుతుందన్నారు. శామీర్‌పేటకు చెందిన హరి బాబు అనే యువకుడు రోడ్డు ప్రమాదంలో బొలొర వాహనం అతివేగంతో మృతిచెందిన సంగతి తెలిసిందే. ఇలా ఎంతో మంది పలుసార్లు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోవటం, తీవ్రగాయాలకు గురికావటం జరుగుతుందని ఇక నైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు, పోలీసులు రోడ్డు ప్రమాదాలను అరికట్టటానికి ఆయా చౌరస్తాల వద్ద సిగ్నల్ పాయింట్స్, చిన్నపాటి రేడియంతో కూడిన స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని, వాహనాల స్పీడ్‌ను తగ్గించటానికి ప్రమాదాలు జరగకుండ ఉండటానికి బారికేడ్స్ కూడ చౌరస్తాల వద్ద ఏర్పాటు చేయాలని వారు కోరారు. దీనికి శామీర్‌పేట సిఐ శ్రీనాథ్ స్పందిస్తూ ఈ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, రోడ్డు నియమాలు పాటించే విధంగ

.శామీర్‌పేటలోని రాజీవ్‌రహదారి నల్సార్ చౌరస్తా, దర్గా చౌరస్తాల వద్ద రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐకి వినతిపత్రాన్ని అందజేసిన జిల్లా బిజెపైఎం ఉపాధ్యక్షులు బోయిని శివ, పలువురు నాయకుల దృశ్యం

ప్రమాదాల నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవటం జరుగుతుందని, త్వరలోనే రోడ్డు ప్రమాదాలపై అవగాహన సమావేశంను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారని జిల్లా ఉపాధ్యక్షులు బోయిని శివ తెలిపారు. దీనిలో ఆయనతో పాటు నాయకులు మాదాసు శ్రీకాంత్, దుర్గారావు, విష్ణు, జోయల్ సోను,కార్తీక్,హరి పలువురు పాల్గొన్నారు. ఈ విష యంపై తూంకుంట మున్సిపల్ కమిషనర్‌కు కూడ కలిసి సమస్యను పరిష్కరించే విధంగ వినతిపత్రంను అందజేయనున్నట్లు బోయిని శివ తెలిపారు.

తిమ్మాపూర్ వరకు నూతన రోడ్డును నిర్మించాలి

- అందెల శ్రీరాములుకు బిజెపి నాయకుల వినతి

మహేశ్వరం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :

మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలానికి సంబంధించిన లేమూర్, తిమ్మాపూర్, బైరాగి గూడా, రాచలూరు గ్రామాల ప్రజలు శ్రీశైలం హైవే లో ఉన్నటువంటి అవేర్ మాధవన్జి హాస్పిటల్ నుండి వయా లేమూర్ నుండి తిమ్మాపూర్ వరకు నూతన రోడ్డు నిర్మించాలని, అదే దారిలో ఉన్నటువంటి అటవీ శాఖకు సంబంధించిన భూమిలో రోడ్డు నిర్మాణం చేపట్టే విధంగా కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి రోడ్డు నిర్మాణం కోసం కృషి చేయాలని మహేశ్వరం నియోజకవర్గం బిజెపి కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ ..కేంద్ర మంత్రివర్యులు గంగాపురం కిషన్ రెడ్డి ఇట్టి రోడ్డు కోసమై సంబంధిత కేంద్ర మంత్రి వర్యులు నితిన్ గడ్కరి దృష్టికి తీసుకెళ్లారని అతి తొందరలో నూతన

అందెల శ్రీరాములుకు వినతి పత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు.

రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర డైరీ ఫామ్ కన్వీనర్ జగదీశ్వర్ రెడ్డి, కందుకూరు మండలం బిజెపి ఉపాధ్యక్షులు బండ ఆంజనేయులు, బిజెపి సీనియర్ నాయకులు ఎడ్ల వెంకటేష్, శివప్రసాద్, గంగపుత్ర మహేష్, బీజేపైఎం నాయకులు పి శివ, యాదగిరిరెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మకు నివాళులర్పించిన పరిగి ఎమ్మెల్యే టిఆర్ఆర్

పరిగి సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా పరిగి పట్టణంలోని ఐలమ్మ విగ్రహానికి పూల మాల వేసి స్థానిక నాయకులు ,ప్రజాప్రతినిధులతో కలిసి పరిగి ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అణచివేతకు, అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడిన ఐలమ్మ తెలంగాణకే గర్వకారణమని, ఆమె ఆత్మవిశ్వాసం, ధైర్యసాహసాలు నేటి తరాలకు స్ఫూర్తి అందిస్తుందని అన్నారు..మహిళా సమాజం ఎదుగుదలకు, రైతాంగం బలోపేతానికి ఆమె చూపిన మార్గంలో ముందుకు సాగాలని పేర్కొన్నారు.. అనంతరం , పరిగి మండలం రంగాపూర్ వద్ద ముదిరాజులకు కేటాయించిన భవన నిర్మాణానికి భూమి పూజ లో పాల్గొన్నారు.., ముదిరాజ్ సంఘ అభివృద్ధికి నిరంతరం తోడ్పాటును అందిస్తానని అన్నారు.. ముదిరాజ్ సోదరులను బిసిడి నుండి బీసీఏ లోకి చేర్చాలని 2014లో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అసెంబ్లీలో ప్రస్తావించిన విషయాన్ని గుర్తుచేశారు..తప్పకుండా

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ముదిరాజ్ సోదరులను బిసిడి నుండి బీసీఏ లోకి రావడానికి కృషి చేస్తానని తెలిపారు.. ముదిరాజులకు రాజకీయంగా కాంగ్రెస్ పార్టీలో అవకాశం కల్పించామని, భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు కల్పిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.. బిసి లకు స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లు అమలు చేయుటకు కాంగ్రెస్ పార్టీ నిబద్ధతగా ఉందని, రాబోయే రోజుల్లో కచ్చితంగా బీసీ రిజర్వేషన్లను సాధిస్తామన్నారు.

చికిత్స కోసం ఆర్థిక సహాయం

కేశంపేట సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

కేశంపేట మండలం పరిధిలోని తొమ్మిదిరేకుల గ్రామానికి చెందిన రొయ్యల శ్రీరాములు అనారోగ్య కారణాలతో గత 4 రోజుల నుండి షాద్ నగర్ లోని బుగ్గారెడ్డి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న కేశంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీస కరుణాకర్ రెడ్డి శ్రీరాములు ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని శ్రీరాములు పరామర్శించి మనోధైర్యాన్ని అందించి, వైద్య ఖర్చుల నిమిత్తం తన వంతు సహాయంగా శ్రీరాములు భార్య జయమ్మకు బుధవారం 5000 వేల రూపాయలను అందజేశాడు. తమ పరిస్థితిని తెలుసుకొని ఆర్థిక సహాయాన్ని అందించినందుకు కరుణాకర్ రెడ్డికి జయమ్మ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్, ఐలాపురం హరీష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న నర్సిములు

దోమ.సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :

మహిళలపై జరుగుతున్న నేరాలు చట్టాలపై అవగాహన కల్పించుకోవాలని పర్గి డివిజన్ షీటిం ఇంచార్జి నర్సిములు తెలిపారు. బుదవారం నాడు దోమ మండల పరిదిలోని బడెంపల్లి పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మహిళలపైజరుగుతున్న నేరాలు,నిర్భయ చట్టం, పిఒసిఎస్ఒ చట్టం,100 డయల్,షీ టీం నం-181సీసీ కెమెరాలు. బాల్య వివాహాలు బాల కార్మిక వ్యవస్థ.కమ్యునిటి పోలీసింగ్ మానవ అక్రమ రవాణా.మద్యపాన నిషేధం.బ్యాంకింగ్ ఆన్‌లైన్ మోసాలు గంజాయి నిర్మూలన,డ్రగ్స్ నిషేధం సైబర్ నేరాలువివిధ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాలప్రదానోపాధ్యాయులు శివా ప్రసాద్,అధ్యాపక బృందం, విద్యార్థులు,షీ టీం సభ్యులు బి.సావిత్రి పాల్గొన్నారు.

తుది ఓటర్ జాబితా విడుదల

కేశంపేట సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

జడ్పిటిసి, ఎంపిటిసి, ఎన్నికల తుది జాబితా ఓటర్ లిస్టును బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో విడుదల చేసిన ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి. ఈ సందర్భంగా రవి చంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మండలంలో ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల నిమిత్తం తుది ఓటర్ల జాబితా ప్రదర్శన చేయడం జరిగినదని ఫైనల్ పోలింగ్ స్టేషన్ల లిస్టు మండల పరిషత్ కార్యాలయం తోపాటు మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో విడుదల చేయడం జరిగిందన్నారు. మొత్తం 12 ఎంపీటీసీలకు, ఒక్క జడ్పిటిసి స్థానాలకు 62 తుది పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు, కేశంపేట మండలంలో మొత్తము 36,947 ఓటర్లు కలదు ఇందులో 18316 పురుషులు, 18,631 స్త్రీల ఓట్లు ఉన్నాయని ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి తెలిపారు.

చాకలి ఐలమ్మ స్ఫూర్తిగా మహిళలు వీరవనితలుగా మారాలి

- మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కెఎల్ఆర్



ఐలమ్మ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కీచ్చన్నగారి లక్ష్మారెడ్డి, తదితరులు.

మహేశ్వరం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త : చాకలి ఐలమ్మ స్ఫూర్తిగా మహిళలు వీరవనితలుగా మారాలని మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆర్కేపూరం డివిజన్‌లో ఆమె విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...భూమి కోసం, భుక్తికోసం, విముక్తికోసం పోరాడిన చాకలి ఐలమ్మ స్ఫూర్తిగా నేటితరం మహిళలు ఉండాలన్నారు. వెట్టిచారికి విముక్తికోసం జరిగిన పోరాటంలో వీరవనిత ఐలమ్మ స్ఫూర్తి మరవలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు గణేష్, నాయకులు ఉపేందర్ రెడ్డి, సైదులు, మార్కెట్ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మానసిక రుగ్మతలకు చికిత్స తీసుకోవాలి

-ఆత్మహత్య సమస్యకు పరిష్కారం కాదు

మేడ్చల్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త ఃి ప్రపంచ ఆత్మహత్య నివారణ దినోత్సవం సందర్భంగా, మెడిసిటీ వైద్య కళాశాలలో విద్యార్థులకు కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కార్యక్రమ అనంతరం వైద్య కళాశాల సైకియాట్రీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ అనురాగ్ శ్రీవాత్సవ మాట్లాడుతూ, భారతదేశంలో ఆత్మహత్యల రేటు ఆందోళనకరంగా పెరుగుతోందని తెలిపారు. 2017లో లక్ష మందికి 9.9 శాతం ఆత్మహత్యలు ఉండగా, 2022 నాటికి ఈ సంఖ్య 12.4 శాతానికి పెరిగినట్లు ప్రభుత్వ గణాంకాలు తెలియజేస్తున్నాయన్నారు. ముఖ్యంగా 15 నుండి 30 సంవత్సరాల మధ్య యువతలో ఆత్మహత్యలు 4 శాతం మేర పెరగడం తీవ్రమైన విషయమన్నారు. ఈ పరిస్థితికి గల ప్రధాన కారణం తీవ్రమైన ఒత్తిడితో కూడిన విద్యా, ఉద్యోగ పోటీతత్వం, కుటుంబ, ఆర్థిక సమస్యల వల్ల కలిగే ఒత్తిడి, సోషల్ మీడియా వినియోగం వల్ల ఏర్పడే మానసిక సంఘర్షణలు, సంబంధాలు, టీనేజ్ వయసులో తలెత్తే కొత్త సంబంధాల వల్ల వచ్చే మానసిక ఒత్తిడి సమస్యలన్నీ మానసిక అనారోగ్యానికి దారితీస్తాయని తెలిపారు. దీనిని సకాలంలో గుర్తించి చికిత్స అందిస్తే ఆత్మహత్యలను నివారించవచ్చని పేర్కొన్నారు. సమస్య ఎంత పెద్దదైనా, ఆత్మహత్య పరిష్కారం కాదని ఆయన నొక్కి చెప్పారు. ఆత్మహత్య ఆలోచనలు ఉన్న విద్యార్థులు, యువకులు తమ స్నేహితులు, తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులతో దీని గురించి చర్చించాలని సూచించారు. అలా చేయడం వల్ల ఆందోళన తగ్గుతుందని, సమస్యకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. సహాయం అవసరమైనవారు మెడిసిటీ హాస్పిటల్ సైకియాట్రీ హెల్ప్‌లైన్ 9390465470, భారత ప్రభుత్వ టెలీ మానస్ హెల్ప్‌లైన్ 18008914416కు కాల్ చేసి తమ సమస్యలను పంచుకోవచ్చని చెప్పారు. కార్యక్రమం చివరిలో, ఆత్మహత్యలకు గల కారణాలు, వాటి నివారణ మార్గాలు, మానసిక అనారోగ్యం పట్ల సమాజంలో రావాల్సిన మార్పులపై వైద్య విద్యార్థులు తయారు చేసిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఉత్తమ పోస్టర్‌కు ప్రత్యేక బహుమతి అందించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మేడ్చల్ మండల వ్యవసాయాధికారిగా మాధవరెడ్డి బాధ్యతలు

మేడ్చల్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త ఃి

మేడ్చల్ మండల వ్యవసాయ అధికారిగా మాధవరెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇంతవరకు ఇక్కడ పని చేసిన మండల వ్యవసాయ అధికారిని అర్చన బదిలీపై రాజేంద్రనగర్ ల్యాబ్‌కు వెళ్లగా అక్కడ ల్యాబ్‌లో పని చేసిన మాధవరెడ్డి మేడ్చల్ ఏఓగా బదిలీపై వచ్చారు. ఈ మేరకు ఆయన బాధ్యతలు స్వీకరించారు.

మంచాల గ్రామస్తుడు మురళికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

మంచాల సెప్టెంబర్ 10,ప్రభాతవార్త

మంచాల గ్రామంలోని నీళ్ల మురళి ఉత్తమ ఉపాధ్యాయునిగా బుధవారం అవార్డు అందుకున్నారు. జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్నందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. మురళీ మాట్లాడుతూ ప్రతి విద్యార్థితో స్నేహ పూర్వకంగా మెదులు తనని విద్యార్థుల భవిష్యత్తుకై ప్రతిక్షణం కృషి చేస్తానని తెలిపారు. 25 సంవత్సరాల నుండి విద్య వృత్తిలోనే ఉండడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. పిల్లలను మేధావులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుని పాత్ర కీలకమని తెలిపారు.

కాంగ్రెస్ పాలనలో ప్రజలకు కష్టాలు తప్పడం లేదు : మాజీ ఎమ్మెల్యే ఆనంద్

కార్యాలయాన్ని ప్రారంబిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆనంద్

మర్పల్లి సెప్టెంబర్ 10 ప్రభాతవార్త: కాంగ్రెస్ పాలనలో ప్రజలకు నిత్యం కష్టాలు తప్పడం లేదనీయారియా కొరతతో రైతులు పడరాని పాట్లు పడుతున్నారనీ మాజీ ఎమ్యేల్యే మెతుకు ఆనంద్ అన్నారు.మర్పల్లి మండల కేంద్రంలో బుధవారము బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంబించారు.ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ పార్టీ కార్యాలయం జనతా గ్యారేజ్‌గా మారాలనీ ప్రజాసమస్యలు పరిష్కరిండంలో నాయకులుముందుండాలనీ అన్నారు.పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలనీ స్థానిక ఎన్నికలో సత్తా చాటాలనీఆయన కార్యకర్తలకు సూచించారు.రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలన పై ప్రజలు విసిగి పోయారనీ రాబోవు ఎన్నికలలో ప్రజలు బిఆర్ఎస్‌కు పట్టం కడుతారనీ ఆయన అన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్‌రెడ్డి,పి. మదూకర్, మదూ,మోహన్